## ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 322 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజ సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమ ద్వారా స్వీకరించిన దరఖాస్తులను వెంటనే సంబంధిత శాఖలు పరష్కారించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.ప్రతి సోమవారం అన్ని మండల కేంద్రాలలోని తహసీల్దార్ కార్యాలయాలలో అలాగే మున్సిపల్ కార్యాలయాలలో కూడా ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు.ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,అసిస్టెంట్ ట్రైయిని కలెక్టర్ సంచిత్ గంగ్వార్,జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్,వివిధ శాఖల జిల్లా అధికారులు,పాల్గొన్నారు.

### మేడ్చల్ కలెక్టరేట్‌లో

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 6, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి అత్యధికంగ 107ధరఖాస్తులు అందాయి. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో డిఆర్ఓ లింగ్యానాయక్ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. కలెక్టరేట్‌లో జరుగుతున్న ప్రజావాణిలో సోమవారం అత్యధికంగ ధరఖాస్తులు అందినందున వెంటనే వాటిని పరిశీలించి పెండింగ్‌లో పెట్టకుండ పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులకు ఆయన సూచించారు. త్వరగా ధరఖాస్తులను పరిశీలించి పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభం తరువాత అత్యధికంగ ధరఖాస్తులు అందటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరిస్తే ప్రజల్లో మరింత నమ్మకం కలుగనుంది. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఒ వెంకటేశ్వర్లు, లా ఆఫీసర్ చంద్రావతి, పలువురు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించిన డిఆర్ఓ లింగ్యానాయక్,పాల్గొన్న జిల్లా అధికారులు

## నేడు రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజ, అభిషేకాలు

**శంకర్‌పల్లి, మార్చి 6, ప్రభాతవార్త :**

శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని చిన్నశంకర్‌పల్లి వార్డులో గల శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో నేడు పౌర్ణమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఉంటాయని ఆలయ పురోమితులు నాగరాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నాలన్నారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**కీసర,మార్చి6,ప్రభాతవార్తః** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు.సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విదంగా మహిళ సంక్షేమం కోసం అనేక పధకాలు అమలు చేస్తూ సీఎం కేసీఆర్ పేదింటికి పద్ద కొడుకుగా,పెద్దన్నగా నిలిచారని అన్నారు. సమాజంలో మహిళలు చైతన్య వం తులు కావాలన్నారు.సమాజంలో సగభాగం ఉన్న మహిళలు చైతన్య వంతులై అన్ని రంగాల్లో ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ గురువెల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ మహిళల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

# కమలం పార్టీ టికెట్‌పై ఎందరివో కనులు...



- దక్కేది ఎవరికో.... వరించేది ఎవరినో....?
- సీనియర్ నాయకుల మధ్య కొరవడుతున్న సమతుల్యత
- కొత్త నాయకులకు అవకాశంగా మారుతున్న వైనం
- సందిట్లో సడేమీయా అంటున్న చోట మోట నాయకులు
- సమీపిస్తున్న సార్వత్రిక ఎన్నికలు... అయోమయంలో సామాన్య కార్యకర్తలు

**షాద్‌నగర్, మార్చి 6, (ప్రభాతవార్త) :**


**కొంత కాలంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కమలం పార్టీ భారీ స్థాయిలో పుంజుకుంటుంటే షాద్‌నగర్ నియోజకవర్గంలో మాత్రం పార్టీ నానా ఇబ్బందులు పడుతుంది. దీనికి ప్రధాన కారణం సీనియర్ నాయకుల మధ్య సరైన సమతుల్యత లేకపోవడమే... ప్రస్తుతం పార్టీలో ప్రధానంగా టికెట్ ఆశీస్తున్న వారి సంఖ్య భారీగా పెరుగుతుంది. ఎవరికి వారే... యమున తీరే అన్న విధంగా తమ అనుచరులతో వర్గాలుగా విడిపోయి నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇదే అదునుగా బయటి వారి చూపు కమలం పార్టీ పై పడుతుంది. దీంతో ఉన్న వారే కాకుండా కొత్తవారితో మరింత తలనొప్పిగా మారే ప్రమాదం ఉందని లోలోన పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. మరి ఓ సారి పరిశీలిస్తే....**

### గత చరిత్ర...

షాద్‌నగర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 15 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరగగా కమలం పార్టీ తరపున ఇప్పటి వరకు ఒక్కసారి కూడ ఎవరు ఎమ్మెల్యేగా గెలిచింది లేదు. గత 15 సంవత్సరాలుగా బీజేపీ పార్టీకి అన్ని తానై పార్టీ కార్యక్రమాలు చేపడుతున్న శ్రీవర్ధన్‌రెడ్డి పార్టీ నియోకవర్గ ఇంఛార్జిగా ప్రస్తుతం కొనసాగుతూ... నియోజకవర్గంలో పార్టీని ముందుకు నడిపిస్తున్నాడు. అంతకు ముందు 2009లో పార్టీ నుంచి వనం ఝాన్సీరాణి పోటీ చేసి నియోజకవర్గంలో బీజేపీ ఉనికినీ చాటిచెప్పింది. దీంతో నియోజకవర్గంలో గ్రామీణ స్థాయి నుంచి బీజేపీ వర్గానికి కార్యకర్తల బలం క్రమ క్రమంగా పెరుగుతు వచ్చింది. వనం ఝాన్సీ రోడ్డు ప్రమాదంలో మరణించిన తరువాత పార్టీ బాధ్యతలు శ్రీవర్ధన్‌రెడ్డి చేపట్టి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ 2014, 2018 ఎన్నికల్లో సహితం పార్టీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు. ఆర్థికంగా, పార్టీ పరంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ కోసం నిత్యం పని చేస్తూ ముందుకు నడిపిస్తున్నాడు.

### టికెటే లక్ష్యంగా... అంతర్గత విబేదాలు.

ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీ పార్టీ ఈ దఫా ఎలాగైన అధికారం చేపట్టాలనే లక్ష్యంతో ఉన్న తరుణంలో నియోజకవర్గంలో మాత్రం ఆ దిశగా అడుగులు పడటం లేదని కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రధానంగా ఎమ్మెల్యే టికెట్ ఆశించే వారి సంఖ్య పెరగడంతో పార్టీలో అంత గందరగోళంగా మారుతుంది. ముఖ్యంగా పార్టీ టికెట్ ఆశీస్తున్న వారిలో ప్రస్తుత నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి, షాద్‌నగర్‌కు చుట్టపుచూపుగా వచ్చే యువ నాయకుడు మిథున్‌రెడ్డి, మరో సీనియర్ నాయకుడు అందెబాబయ్యలు ఉన్నారు. వీరు ఎవరికీ వారే యమునా తీరే అన్న చందంగా తమ అనుచరులతో విడి విడిగా పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు. దీంతో పార్టీలో సీనియర్ నాయకుల మధ్య సమతుల్యత లేదని కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అందరి ముందు కలిసే పని చేస్తునట్లు కనిపించినా లోలోన మాత్రం ఎవరికి వారు తమ పైరవీలు చేస్తునే ఉన్నారు. అగ్రనాయకుల మెప్పు పొందడానికి తమకు తోచిన విధంగా పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు.




### కొత్త వారికి అవకాశంగా.... కమలం పార్టీ

రాబోయే ఎన్నికల్లో షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే ప్రస్తుత తరుణంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మూడో సారి తన స్థానాన్ని ఫదిలంగా ఉంచుకోవడానికి సిద్దమవుతున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే ప్రధానంగా ఇద్దరి మధ్యే పోటీ ఉన్నా, అందులో నియోజకవర్గం ఇంఛార్జిగా కొనసాగుతున్న వీర్లపల్లి శంకర్‌కు ఎక్కువ అవకాశాలు ఉన్నాయనేది పార్టీ చెప్పకనే చెప్పుతునట్లు తెలుస్తోంది. దీంతో ప్రస్తుతం నియోజకవర్గంలో అంతర్గత విబేదాలతో సతమతమవుతున్న కమలం పార్టీపైనే కొత్త వారి కన్ను పడుతుంది. పార్టీ టికెట్ దక్కించుకోవాలని ఎవరికి వారు తమ తమ ప్రయత్నాలు చేస్తున్నారు. సందిట్లో సడేమీయాలా చోట మోట నాయకులు సహితం ఎమ్మెల్యే టికెట్ ఆశీస్తున్నట్లు వాపోతున్నారు. కేవలం ఒక గ్రామానికో, ఒక మండలానికో పరిమితమైన చోట మోట నాయకులు సహి తం ఎమ్మెల్యే టికెటు ఆశించటం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పార్టీలోని వారే కాకుండా కొంత మంది బయటి వారు సహితం కమలం టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

### అధిష్టానం ఏం చేస్తుందో చూడాలి మరి...?

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో నియోజకవర్గంలో కమలం పార్టీలో రానురాను నాయకుల మధ్య అంతరం పెరుగుతునే ఉంది. నియోజకవర్గంలో పార్టీ ఆధ్వర్యంలో ఏ కార్యక్రమం చేసిన గ్రూపులుగా విడిపోయి నిర్వహిస్తున్నారు. రాష్ట్ర, జాతీయ నాయకులు షాద్‌నగర్ వచ్చినప్పుడు అంతర్గత విబేదాలు మరింత ముదురుతున్నాయి. ఒకే కార్యక్రమంలో పాల్గొన్న ఎవరికీ వారు సోషల్‌మీడియాల్లో, పత్రికల్లో విడివిడిగా మాట్లాడినట్లు వార్తలు వేయించుకుంటారు. ఈ మధ్య కాలంలో ఇలాంటి సంఘటనలు పార్టీలో చాలానే జరుగుతున్నాయి. అందువల్లనే ఎప్పటి నుంచో నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి ఇంట్లో కొనసాగుతున్న పార్టీ కార్యాలయాన్ని అక్కడ నిర్వహిస్తే కొందరికి నచ్చటం లేదని ఈ మధ్యే కొంద మంది నాయకులు బాహటంగా అభ్యతరాలు వ్యక్తం చేయడంతో ఇటీవలే ఒక భవనం అద్దెకు తీసుకొని పార్టీ కార్యాయాన్ని సహితం ప్రారంభించారు. అయినా అక్కడ కూడా నాయకులు వ్యవహరిస్తున్న తీరు పట్ల సామాన్య కార్యకర్తలు అసహానం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే టికెట్ పై ఆశలతో పనిచేస్తున్న నాయకుల వ్యవహార శైలి పార్టీ సీనియర్ నాయకులకు, సామాన్య కార్యకర్తలకు ఇబ్బందిగా మారుతుందని పలువురు సామాన్య కార్యకర్తలు వాపోతున్నారు. ఇదంతా చూస్తున్న పార్టీ అదిష్టానం మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయింది. ఎన్నికలు సమీపిస్తుండటంతో పార్టీలో నెలకొన్న సంక్షోభాన్ని ఒక కొలిక్కి తీసుకొస్తుందో లేదో చూడాల్సిందే మరి...!

# ఘనంగా మల్లన్న జాతర

**-పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి,**
**జడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ హరివర్ధన్‌రెడ్డి**
**-శ్రీమల్లిఖార్జునస్వామిని దర్శించుకున్న భక్తజనం**



శామీర్‌పేటలో జరిగిన శ్రీమల్లన్న జాతర సందర్భంగ పాల్గొన్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు,భక్తులు



శ్రీమల్లన్న జాతరలో పాల్గొన్న జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ హరివర్ధన్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు,భక్తులు

**శామీర్‌పేట, మార్చి 6, ప్రభాతవార్త**

శామీర్‌పేటలో శ్రీమల్లిఖార్జునస్వామి (మల్లన్న) జాతర సోమవారం ఘనంగ జరిగింది. శామీర్‌పేటలోని శ్రీమల్లన్న జాతర సందర్భంగ శ్రీస్వామి కల్యాణోత్సవం, అగ్నిగుండాలు, బోనాలు కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. జాతర సందర్భంగ భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి శ్రీమల్లన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగ రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి విచ్చేసి శ్రీమల్లన్నను దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగ యాదవ సంఘం వారు మంత్రిని సన్మానించారు. ఆయనతో పాటు ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్ఎంపిపి సుజాత, ఎంపిటిసి డి.సాయిబాబు, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, గ్రామ ఉపసర్పంచు నర్ల రమేశ్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, శామీర్‌పేట సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, శామీర్‌పేట గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, మండల రైతుబంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, యాదవ సంఘం నాయకులు ఎం.కుమార్‌యాదవ్, బి.ప్రభాకర్‌యాదవ్, నాయకులు దాసరి బాబు, ఎండి అప్జల్‌ఖాన్, వంగ వెంకట్‌రెడ్డి, చాంద్‌పాష, వంగ నర్సింహ్మారెడ్డి, దేశం శ్రీకాంత్‌గౌడ్, మేడి రవి, మేడి భాస్కర్, వార్డు సభ్యులు డి.శ్రీకాంత్‌గౌడ్, డి.నవీన్‌ముదిరాజ్, ఉప్పలయ్య, నాయకులు మహేందర్‌యాదవ్, వి.మురళీ, బి.రవీందర్, సత్యనారాయణ, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

**..పాల్గొన్న జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ హరివర్ధన్‌రెడ్డి**

శామీర్‌పేటలో జరిగిన శ్రీమల్లన్న జాతరలో జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి పాల్గొని శ్రీమల్లన్నస్వామి వారిని దర్శించుకున్నారు. పాల్గొన్న హరివర్ధన్‌రెడ్డిని యాదవసంఘం వారు సన్మానించారు. ఆయనతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, గ్రామ ఉపసర్పంచు నర్ల రమేశ్, గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, యాదవ సంఘం నాయకులు ఎం.కుమార్‌యాదవ్, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## అటెండెన్స్ యాప్ ఆధారంగా జీతాలు అందించాలి - జిల్లా కలెక్టర్



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఈ మాసం జీతభత్యాలు అటెండెన్స్ యాప్ ఆధారంగా అందించాలని డిడిఓలకు కలెక్టర్ ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యాశాఖ మినహా అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా అటెండెన్స్ యాప్ ఆధారంగా ఉద్యోగు లకు జీతభత్యాలు చెల్లించాలని సూచించారు.కార్యాలయానికి ఆలస్యంగా వచ్చే వారు సమయాని కంటే ముందుగానే వెళ్లిపోయే వారిపై దృష్టి సారించి తగు చర్యలు చేపట్టాలన్నారు.క్షేత్రస్థాయి సిబ్బంది,ఇతర కొంత మంది కార్యాలయ సిబ్బంది సాంకేతిక సమస్యల వల్ల ఏదైనా సమస్యలు ఉంటే వాటిపై కూడా దృష్టి సారించి వాస్తవంగా ఉన్న సమస్యలను పరిశీలించాలన్నారు. కార్యాల యాలలో సిబ్బంది అందరూ పారదర్శకంగా పని చేయాలని ఉద్దేశంతో అటెండెన్స్ యాప్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని ఎవరిని ఇబ్బంది పెట్టాలని ఉద్దేశం కాదని కలెక్టర్ అన్నారు.జిల్లాకు చెడ్డ పేరు రాకుండా అధికాలందరూ కలిసి టీం వర్క్‌గా పని చేయాలని కోరారు. కార్యాలయాలలో అటెండర్లుకు గతంలో లాగా పెద్ద పనులు లేవని,వారి సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని కార్యాల య పరిశుభ్రతతో పాటు సెలవు దినాలలో టర్న్ డ్యూటీలు వేయాలని అన్నా రు.కలెక్టర్ కార్యాలయంతో పాటు అన్ని కార్యాలయాలలో పరిశుభ్రత పనులు చేపట్టి కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు.పాఠశాలలు వసతి గృహాలలో పరిసరాలు మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.గ్రామ పంచాయతీలలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఫెన్సింగ్ లేకుండా ప్రమాదకరంగా ఉన్నాయని అట్టి వాటిని గుర్తించి ప్రమాదాలు జరగకుండా ఫెన్సింగ్ చేయాలని సూచించారు.అవెన్యూ ప్లాంటేషన్ కింద నాటిన మొక్కలు తగలబెట్టడం జరుగుతుందని,ఇలాంటి సమస్యలు తిరిగి తలెత్తకుండా అధికా రులు పర్యవేక్షించాలని ఆదేశించారు.విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడుతున్నందున ప్రత్యేక తరగతుల నిర్వహణపై దృష్టి సారించాలన్నారు.ఈ నెల 13న ఉపాధ్యాయ శాసన మండల ఎన్నికలు ఉన్నందున సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలన్నారు.మార్చి 15 వరకు అన్ని గ్రామాల లో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించా రు.ప్రభుత్వ అధికారులందరూ నిబద్ధతలతో పనిచేసి ప్రభుత్వానికి,జిల్లాకు మంచిపేరు వచ్చేలా పని చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్,జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్,అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీ అంతర్గతంగా ఒక్కటే...

**- టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌గౌడ్**
**- చటాన్‌పల్లిలో హత్ సే హత్ జోడో యాత్రకు భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌గౌడ్, తదితరులు.

**షాద్‌నగర్, మార్చి 6, (ప్రభాతవార్త) :**

రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు అంతర్గతంగా ఒక్కటేనని, రాబోయే ఎన్నికల్లో లోలోన కలిసే పనిచేస్తాయని టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌గౌడ్ ఆరోపించారు. సోమవారం షాద్‌నగర్ పట్టణ పరిధిలోని చటాన్‌పల్లిలోని 3వ, 4వ వార్డులలో టీపీసీసీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో చేపట్టిన హత్ సే హత్ జోడో యాత్రకు టీపీసీసీ వర్కింగ్ నప్రెసిడెంట్ మహేష్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చటాన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంత డబ్బు అయిన ఖర్చు పెట్టి ఓట్లు కొనుకోవడానికి సిద్ధంగా ఉన్నారని, దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల మాదిరిగానే రాబోయే ఎన్నికల్లో భారీ స్థాయి ఖర్చు పెట్టడానికి సిద్ధవుతున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్య మంత్రి కేసీఆర్ కాంట్రాక్ కమీషన్లతో వేల కోట్ల రూపాయలను దోపిడి చేశారని, ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని పారించి మళ్లీ తన ఎమ్మెల్యేలను గెలిపించుకోవాలని చూస్తున్నారని, ఆయన మాటలను, చేతలను ఈ సారి ఎన్నికల్లో ప్రజలే తిప్పి కొడుతారని అన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎవరు గెలిచే పరిస్థితి లేదని, బీజేపీ పార్టీకి 7, 8 స్థానాలు వస్తే మహా గొప్పే అని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ పార్టీలు ఇచ్చే డబ్బులను తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించాలని, పార్టీకి ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల నాయకులకు న్యాయం జరుగుతుందని, అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతాయని ఆయన అన్నారు. హత్ సే హత్ జోడో యాత్ర ద్వార ప్రజల్లోకి వెళుతున్న కాంగ్రెస్ పార్టీకి వస్తున్న మద్దతును చూసి కేసీఆర్ ఓర్వలేకపోతున్నారని ఆయన విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, సీనియర్ నాయకుడు బాబర్‌ఖాన్, స్థానిక కౌన్సిలర్ శ్రీనివాస్, మసూద్‌ఖాన్, రాజేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చంది తిరుపతిరెడ్డి, బాలరాజ్‌గౌడ్, కృష్ణారెడ్డి, నరసింహాయాదవ్, పురుషోత్తంరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందెమోహాన్, అందె శ్రీకాంత్, సీతారాం, ఆశోక్ పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవరుచుకోవాలి

**కీసర,మార్చి6,ప్రభాతవార్తః**

భక్తితోనే సమాజ శాంతి ముక్తి సాధ్యమని అందుకోసం ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో పయణించాలని శ్రీ శంకరానంద సరస్వతి మహ సంస్థానం శ్రీ శారదా దత్తపీఠం ఆదోని మఠం మహ స్వామి అన్నారు.సోమవారం కీసరగుట్ట శ్రీ భవానీరామలింగేశ్వస్వామిని ఆయన దర్శించుకున్నారు.దేవాదాయ ధర్మాధాయ శాఖ అదనపు కమీషనర్ 2 ఆదేశానుసారం ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అభిషేకం చేశారు.ఆలయ చైర్మన్ రమేష్‌శర్మ శాలువాతో సన్మానించి,తీర్థ ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు పాల్గొన్నారు.



కీసరగుట్ట స్వామివారిని దర్శించుకున్న శ్రీ శంకరానంద సరస్వతి మహ సంస్థానం శ్రీ శారదా దత్త పీఠం ఆదోని మఠం మహస్వామి

## పొన్నాల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రమేశ్ ఏకగ్రీవ ఎన్నిక



పొన్నాల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా మ్యాడబోయిన రమేశ్ ఏకగ్రీవంగ ఎన్నిక కావటంతో నియామకపత్రాన్ని అందజేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్,పాల్గొన్న నాయకులు

**శామీర్‌పేట, మార్చి 6, ప్రభాతవార్త**

పొన్నాల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా మ్యాడబోయిన రమేశ్ ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు. శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామంలో గ్రామ ఉపసర్పంచు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ గడ్డం రమేశ్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక జరిగింది. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్ సమక్షంలో ఎన్నిక జరిగింది. ఎన్నికైన రమేశ్‌కు నియామకపత్రాన్ని ఆయన అందజేశారు. గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు పార్టీ నాయకులకు రమేశ్ దన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తాను అందరి సహకారంతో కృషి చేస్తానని రమేశ్ పేర్కొన్నారు. టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి ఆశీస్సులతో పార్టీని మరింత బలోపేతం చేయటానికి కృషి చేస్తానని రమేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మండల పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్,ఉపసర్పంచు గడ్డం రమేశ్, మండల కాంగ్రెస్ రైతు కమిటీ అధ్యక్షులు వై.నాగేశ్వర్‌గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు అమరేందర్, గ్రామ బిసిసెల్ నాయకులు వి.యాదగిరి, మండల కాంగ్రెస్ నాయకులు కె.కృష్ణ, గ్రామ నాయకులు శేషాచారి, నిరంజన్, బి.భాస్కర్, బి.పాండుగౌడ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల కార్యాలయంలో మహిళా దినోత్సవం



శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవ సందర్భంగ పాల్గొన్న మహిళా ఉద్యోగులను,సిబ్బందిని సన్మానించిన మహిళా ఎంపిపి, జడ్పీటిసి,వైస్‌ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచులు

**శామీర్‌పేట, మార్చి 6, ప్రభాతవార్త**

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగానే శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులను,సిబ్బందిని శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్‌ఎంపిపి సుజాతలు పాల్గొని సన్మానించి సత్కరించి అభినందనలు తెలియజేశారు. సోమవారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం జరిగింది. సెలవుల కారణంగ ముందస్తుగానే మహిళా దినోత్సవాన్ని నిర్వహించటం జరిగిందని వారు పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, మహిళలు మహిళా దినోత్సవాన్ని సంతోషంగ జరుపుకోవాలని ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్యలు సూచించారు. మండల కీలక పదవుల్లో ఇటు ప్రజాప్రతినిధులుగా, అటు అధికారులుగ మహిళలు రాణించటం సంతోషంగ ఉందని మహిళా అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగ మహిళల ఉద్యోగులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎంపిడిఓ జి.వాణి, ఎంపిఓ సునిత, ఎంపిటిసిలు ఎస్.ఇందిర,ఎ.ఇందిర, పలువురు మహిళా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



ఆర్టీసీ డిపో మహిళదినోత్సవ వేడుకలు...

**షాద్‌నగర్, మార్చి 6, (ప్రభాతవార్త) :**

అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉష ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిల ఉద్యోగులకి ఆటల పోటీలు ముగ్గుల పోటీలు నిర్వహించారు.. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి డిపో మేనేజర్ బహుమతులు అందజేశారు. అదేవిధంగా డ్యూటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులను, నిత్యం ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళ ప్రయాణీకులను శాలువా, ప్రశంస పత్రాలతోసత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, కండక్టర్లు, డ్రైవర్లు, మహిళలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సంఘటితం కావాలి

**షాబాద్, మార్చి 6, ప్రభాతవార్త :**

రైతులు సంఘటితం కావాలని భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి తెలిపారు. సోమవారం షాబాద్ రైతువేదిక ఆరుబయట సంఘం ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి అనంతరం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు పార్టీలకతీతంగా సంఘటితం కావాలన్నారు. షాబాద్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కం.లి సంఘం స్థాపించబడమైందని, ప్రభుత్వం నుండి శాస్త్రవేత్తల చేత తగిన వ్యవసాయ సూచనలు,సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సంఘం ద్వారా మార్కెటింగ్ కూడా చేసుకోవచ్చాన్నారు. మండలంలో రైతులకు విదు యృత్ సమస్యలు అధికంగా ఉన్నాయని, విద్యుత్ సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు దండు యాదవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణరెడ్డి, సభ్యులు వీరేశం, చంద్రబాబు, బుచ్చిరెడ్డి, మహేందర్‌రెడ్డి, నర్సింలు, చంద్రబాబు, బీమయ్య, రైతులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# కీసర గ్రామ పంచాయతీలో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

- విరాళంగా ఇచ్చిన 5 లక్షల రూపాయలు దుర్వినియోగం
- అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు
- 2వ వార్డు సభ్యులు రామారం ప్రదీప్



కీసర గ్రామ పంచాయతీలో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న 2వ వార్డు సభ్యులు రామారం ప్రదీప్

**కీసర,మార్చి6,ప్రభాతవార్తః**

కీసర గ్రామ పంచాయతీలో అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని 2వ వార్డు సభ్యులు రామారం ప్రదీప్ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే గ్రామ పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఇచ్చిన రూపాయలు 5 లక్షల విలువ గల సామాగ్రిని దుర్వినియోగం చేసిన వారిని గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన కీసరలో విలేఖరులతో మాట్లాడుతూ సామూహిక స్మశాన వాటికను కేంద్ర ప్రభుత్వం నిధులతో రూపాయలు 10 లక్షలు ఖర్చు చేస్తూ వైకుంఠధామంను నిర్మించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.కో ఆప్షన్ సభ్యులు వస్తు రూపేణా ఇచ్చిన రూపాయలు 5 లక్షల సామాగ్రి ఏమైనట్లు ఎవరి ఇంటికి వాడుకున్నారని ఆయన ప్రశ్నించారు. కో ఆప్షన్ సభ్యులు ఇచ్చిన సామాగ్రిని స్మశాన వాటిక నిర్మాణానికి వాడలేదని గ్రామ సర్పంచ్,కో ఆప్షన్ సభ్యులు కుమ్మక్కై పంచాయతీ కార్యదర్శిని కూడగట్టుకుని ఆ సామాగ్రిని సొంత ఇంటి నిర్మాణానికి వాడుకున్నారని ఆరోపించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి దుర్వినియోగం చేసిన సొమ్మును రికవరీ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.నిధులు దుర్వినియోగం చేసిన సర్పంచ్,కో ఆప్షన్ సభ్యులు,సహకరించిన పంచాయతీ కార్యదర్శిని వెంటనే విధుల నుంచి తొలగించాలని కూడా రామారం ప్రదీప్ కలెక్టర్‌ను కోరారు.

## అక్రమ నిర్మాణం ఫిర్యాదుపై డిఎల్‌పిఓ విచారణ

**బెజ్జంకి, మార్చి 6, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సర్వే నంబరు 606లో గల ప్రభుత్వ భూమిలో మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా ఇంటిని నిర్మిస్తున్నాడని స్థానికుడు ఉప్పులేటీ బాబు లోకాయుక్తాలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం హుస్నాబాద్ డివిజన్ డీఎల్‌పీఓ రాజీవ్‌కుమార్ సందర్శించి విచారించి ఫిర్యాదు దారుడు నిర్మాణదారుడి నుంచి లిఖిత పూర్వకంగా వాగ్ములాలను సంబంధిత అధారాలతో కూడిన ధృవపత్రాలను సేకరించి వాటి అధారంగా నివేదిక రూపొందించి పై అధికారులకు అందజేస్తామన్నారు. ఇదిలా ఉండగా సదరు నిర్మాణదారుడు పలువురు ప్రజాప్రతినిధుల కు మామూళ్లు అందజేశానని అరోపించగా కొద్దిపాటి గందరగోళం ఎర్పడింది. గతంలో తహాశీల్దార్‌గా విధులు నిర్వహించిన నాగజ్యోతి ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకుంది. అమె బదిలీ అయినప్పటీ నుంచి మండలంలో ప్రభుత్వ భూములు మాయమవడంతో పాటు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గ్రామస్తులు డీఎల్‌పీఓ ఎదుట అరోపించారు.

## మహిళా కండక్టర్లను సన్మానించిన డిపో మేనేజరు

**హుస్నాబాద్, మార్చి 6, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా సోమవారం హుస్నాబాద్ డిపో మేనేజరు వెంకటేశ్వర్ మహిళా కండక్టర్లను సిబ్బందితో కలసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలను అందజేశారు. అనంతరం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలకు పుష్పగుచ్చాలు అందించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బస్ డిపోలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన మహిళా కండక్టర్లకు బహుమతులు అందజేశారు.డిపోను లాభాల బాటలో నడిపేందుకు మహిళా కండక్టర్లు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ సుభవర్ధన్ స్టేషన్ మాష్టర్ తిరుమల్‌రావు,ఏఎమ్‌ఫ్ సామేల్,ఎస్టిఐ నర్సయ్య,మహేందర్,ఎమ్‌ఎస్ రెడ్డి,విడి రెడ్డి,సురేష్,మ్యాకల రాములుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అనంత పద్మనాభ స్వామి జాతర మహోత్సవాలు

**పాపన్నపేట, మార్చి 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కొలువై ఉండి భక్తులతో నిత్యపూజలందుకుంటున్న అనంత పద్మనాభ స్వామి జాతర మహోత్సవాలను ఈ నెల 7వ తారీఖు నుంచి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ కుమ్మరి జగన్నాథం తెలిపారు. జాతర మహోత్సవాలను పురష్కరించుకుని మంగళవారం బండ్ల ఊరేగింపు, బుధవారం స్వామివారి కళ్యాణోత్సవం, గురువారం రథోత్సవ కార్యక్రమాలను భక్తిశ్రద్దలతో నిర్వహించనున్నట్లు వివరించారు. జాతర మహోత్సవాలకు మెదక్ శాసన సభ్యులు పద్మాదేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కరణం ఉమాదేవిలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో జాతర మహోత్సవాల్లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని సర్పంచ్ కుమ్మరి జగన్నాథం సూచించారు.

## గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దు

**-గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్‌నాయక్**

**హుస్నాబాద్‌టౌన్, మార్చి 6,ప్రభాతవార్త :** గిరిజనుల ఆరాధ్యదైవం అయిన శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమం ఫిబ్రవరిలో నిర్వహించాల్సి ఉండగా హుస్నాబాద్ నియోజకవర్గ అధికారులు, ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ నెల రోజుల తర్వాత మార్చిలో నిర్వహించడాన్ని బిజెపి గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్‌నాయక్ తప్పుపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఆరాధ్యదైవ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించకపోయినా పర్వాలేదు కానీ సమయపాలన లేకుండా నిర్వహిస్తూ మా మనోభావాలు,ఆత్మగౌరవాన్ని దెబ్బతీయవద్దన్నారు.

## ఆలయ పునర్ నిర్మాణానికి భూరీ విరాళాలు

**హుస్నాబాద్‌రూరల్, మార్చి6, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలోగల శ్రీమహాలింగేశ్వర పురాతన ఆలయ పునఃనిర్మాణానికి అదే గ్రామానికి చెందిన బొమ్మగాని ప్రజ్ఞ జ్ఞాపకార్థం వారి నానమ్మతాతలు సోమవారం రోజున రూ 1లక్ష నూట పదహారు రూపాయల భూరీ విరాళాన్ని గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్‌కు అందిచగా అలుమల్ల స్వరూపరాణిరామ్‌రెడ్డిలు సైతం 1లక్ష 116రూలను రామ్‌రెడ్డి తల్లితండ్రుల జ్ఞాపకార్థం అందిచడంతో పాటు అయిలేని రాంరెడ్డి రూ 10,116 విరాళం అందిచినట్లు రమేష్ తెలిపారు.ఇంకా దాతలు ఎవరు ఉన్నా ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని సర్పంచ్ రమేష్ పిలుపునిచ్చారు.

## మహిళాపారిశ్రామిక వేత్తలకు సహాయం చేస్తుంది

**శామీర్‌పేట మార్చి6,ప్రభాతవార్త :** అమెజాన్ రానున్న 24 నెలల పాటు నిర్వహించనున్న తన ఇ కామర్స్ ఎగుమతుల కార్యక్రమం గ్లోబల్ సెల్లింగ్‌లో విక్రేతలుగా ఉమెన్నోవేటర్‌లో భాగమైన 200మంది మహిళా వ్యాపారవేత్తలను ఆన్‌బోర్డు చేయనుంది కొట్లాది మంది అమెజాన్ వినియోగదారులకు తమ ప్రత్యేకమైన మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను విక్రయించేందుకు,దేశం నుండి గ్లోబల్ బ్రాండ్‌లను రూపొందించేందుకు మహిళా పారిశ్రామిక వేత్తలకు ఈ భాగస్వామ్యం ఈ సహాయం చేస్తుంది.విజయవంతమైన ఇ కామర్స్ ఎగుమతు ల వ్యాపారాన్ని నిర్వహించేందుకు అవసరమైన సామర్థం మెరుగుపరచడం నైపుణ్యం సెట్‌లపై ఈ మహిళా ఎంటర్‌ప్యూనర్లతో కలిసి అమెజాన్ పని చేస్తుందని వెల్లడించింది.

## రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత

**శివ్వంపేట, మార్చి 6 ప్రభాతవార్త:** మండలకేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త నియ్యడి నాగరాజు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త సోమవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడ వద్దని, అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఆయన వెంట సర్పంచి పి.శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి పద్మ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, వార్డు సభ్యులు పోచాగౌడ్, వంజరి కొండల్, పంబాల సంతోష్, నియ్యడి సింహం, నాయకులు దొడ్ల అశోక్, దావూద్, గౌరీశంకర్, ఖదీర్, ముద్దగళ్ల రాజు, పత్రాల రాజు, అరిగె వెంకటేష్, దర్శన్, బొట్టు శివ పాల్గొన్నారు.

## వివక్షతలేని సమాజ నిర్మాణం కావాలి : ఎంపిపి

**కొండపాక, మార్చి 6, ప్రభాతవార్త :** మహిళల పట్ల వివక్షతలేని సమాజం నిర్మాణ కోసం అందరు కృషి చేయాలని ఎంపిపి ర్యాగల్ల సుగుణ అన్నారు. సోమవారం దుద్దెడలో మహిళ దినోత్సవ వేడుకలు ఐఆర్‌డిఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నాబార్డు వారి సహకరంతో ప్రపంచ మహిళ దినోత్సవాన్ని పురష్కరించుకొని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరెపల్లి మహదేవ్‌తో కలిసి ఆమె మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండలని కోరారు. మహిళలు చైతన్యవంతమైతేనే సమాజం అభివృద్ది చెందుతుందన్నారు. మగ్గం వర్క్‌లో 15 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారికి నాబార్డు డిడిఎం శ్రీ సేసిల్ తిమోతి ఎంపిటిసీ గురజాడ బాలాజీ, స్వచ్ఛంద సంస్థ కె. రాజలింగం చేతుల మిదుగా సర్టిఫికేట్లను అందించారు.

## పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టకు రూ. 10 వేలు విరాళం

**కొండపాక, మార్చి 6, ప్రభాతవార్త :** ముదిరాజ్ కులం అరాధ్య దైవం పెద్దమ్మతల్లి దీవేనలతో సమృద్ధిగా పంటలు పండి గ్రామం సుభిక్షంగా ఉండాలని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, ఎంపిటిసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ కోరారు. సోమవారం లకుడారం మదిర కోలోనివంపు కాకులగడ్డలో నిర్మించిన దేవాలయంలో వారం రోజుల్లో జరగనున్న పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన రూ॥ 40 వేలను ముదిరాజ్ కుల పెద్దలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల కుల దైవం పెద్దమ్మతల్లి అని అమ్మవారిని కొలిచిన వారికి ఆమె అండగా ఉంటుందన్నారు. పెద్దమ్మతల్లి దీవేనలతో గ్రామ ప్రజలంత ఆయురారోగ్యలతో ఉండాలని అకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కంకనాల మల్లేశం, పార్టీ సీనియర్ నాయకుడు ఈగ స్వామి, ముదిరాజ్ కుల పెద్దలు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**అక్కన్నపేట, మార్చి 6, ప్రభాతవార్త :** మండలంలోని అంతకపేట నుండి చిన్నగుబ్బడి గ్రామం వరకు బిటి రోడ్డు మంజూరైన సందర్బంగా సోమవారం రోజున రోడ్డు మంజూరుకు ప్రతిపాదనలు పంపిన స్థానిక ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌తో పాటు సహకరించిన మంత్రులు తన్నీరు హరీష్‌రావు,ఎర్రబెల్లి దయాకర్‌రావులతో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్‌ల చిత్రపటాలకు అక్కన్నపేట జడ్పిటిసి భూక్య మంగ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్బంగా రోడ్డు మంజూరు చేపించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇర్రి లావణ్య రాజిరెడ్డి, ఉపసర్పంచ్ సమ్మయ్య, నాయకులు రఘుపతి, పాషా తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయకర్తగా నూక సంపత్

**హుస్నాబాద్, మార్చి 6, ప్రభాతవార్త :** ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత్సవాల ప్రధాన సమన్వయకర్తగా కవి,డిసైనర్,సాహితి సేవకులు శ్రీశ్రీ కథా వేదిక జాతీయ కార్యదర్శి హుస్నాబాద్ పట్టణానికి చెందిన నూక సంపత్ కుమార్ ఎంపికయ్యారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మెన్ డా కత్తిమండ ప్రతాప్,చేజర్ల ఇంద్రాణి ట్రస్ట్ చైర్మెన్ కింగ్ ఇంద్ర సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ 9,10తేదీల్లో జరగనున్న ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత్సవాల ప్రధాన సమన్వయకర్తగా నూక సంపత్‌కుమార్ వ్యవహరించనున్నట్లు ఆయన తెలిపారు.

## మగువ లేనిదే మనుగడ లేదు ....

**హుస్నాబాద్, మార్చి 6, ప్రభాతవార్త :** యత్ర నార్యస్థు పూజ్యంతే రమంతే తత్ర దేవతా: అనే సూక్తిని మహిళలు ఎక్కడైతే పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెపుతారని మండల పరిషత్ అధ్యక్షురాలు లకావత్ మానస అన్నారు.ఇదే కార్యక్రమంలో పాల్గొన్న హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ స్త్రీ లేనిదే గమనం లేదు.స్త్రీ లేనిదే జననం లేదు సృష్టికి మూలం అమ్మ అని అన్నారు.. వంటింటి కుందేల్లా కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని హుస్నాబాద్ మండల పరిషత్ అధ్యక్షురాలు లకావత్ మానస వ్యాఖ్యానించారు.చివరకు ఇంటిని లక్షణంగా తీర్చిదిద్దుతూ ఆర్థికంగా ఎదిగేందుకు దోహదం చేసేది ఒక మహిళేనని మానస అన్నారు.అనంతరం హుస్నాబాద్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు మణీలను శాలలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్టల రాజ్‌బహదూర్ మండల విద్యాధికారి దేశిరెడ్డి,గ్రామ సర్పంచ్ బత్తిని సాయిలు,ఎంపిటిసి బొమ్మగాని శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హోలి సంబరాలను ఆనందంగా జరుపుకోండి

మార్చి6,ప్రభాతవార్త : బెజ్జిల్లా సహ శక్తీకరించబడిన అమెజాన్ వారి ప్రత్యేకంగా కూర్చి హోలీ షాపింగ్ స్టోర్‌తో రంగుల ఆనందాన్ని తెచ్చుకోండి రంగులు మరియు పిచికారీలు,రక్షణ, పూజ సామాగ్రులు, మరెనో వాటిపై 70శాతం వరకు తగ్గింపు పొంది,సంతోషంతో కూడాన హోలీ సంబరాలను ఆనందంగా చేసుకోవాలని వెల్లడించింది.

## విద్యార్థులకు బయాలజీ పరీక్షలు

**సంగారెడ్డి, మార్చి 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం విద్యార్థులకు బయాలజీ పరీక్షలు నిర్వహించారు. తెలంగాణ బయజికల్ సైన్స్ ఫోరం (టిబిఎస్‌ఎఫ్) సంగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులకు బయాలజీ విషయంలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవా రం మనూర్‌లోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 82 మంది విద్యార్థులు (తెలుగు మీడియం 43 మంది, ఇంగ్లీష్ మీడియం 39 మంది) పరీక్షలు రాశారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్ మాట్లా డుతూ ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు ఈ పరీక్షులు రాయడంతో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంద న్నారు. పరీక్షలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించేందుకు కృషి సల్పుతున్న టిబిఎస్‌ఎఫ్ ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు బిరదార్ మల్లికార్జున్, ధన్ సింగ్ నాయక్, లక్ష్మణ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

**దౌల్తాబాద్, మార్చి 6 ప్రభాతవార్త :** దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని హైమద్‌నగర్, ముభారాస్‌పూర్ గ్రామాలలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసిఆర్ గతంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ముఖ్యంగా డబుల్ బెడ్ రూంలు ఇండ్లలో నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దుబ్బాకలో రఘునందన్‌రావు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ ప్రజలను గాలికి వదిలి తాను మాత్రం దుబ్బాకలో పెద్ద ఇల్లు నిర్మించు కున్నాడని అన్నారు. 8 ఏళ్లుగా ఎంపీగా కొత్త ప్రభాకర్‌రెడ్డి ఉండి దుబ్బాక నియోజకవర్గానికి ఎన్ని నిధులు



హైమద్‌నగర్‌లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

తీసుకువచ్చాడో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు. సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలకు అధికంగా నిధులు మంజూరు చేస్తూ దుబ్బాక నియోజకవర్గాన్ని మాత్రం గాలికి వదిలేసారని అన్నారు. ముత్యంరెడ్డి ముందు చూపుతోనే కూడవెల్లి వాగుపై చెక్‌డ్యాంలను నిర్మించారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో మద్యం ఏరులై పారిస్తూ పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. నిత్యావసర ధరలు భారీగా పెరగడంతో పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మండిపడ్డారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసారన్నారు. త్వరలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తనని దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రేపాక తిరుపతి, కర్నాల శ్రీనివాస్,దశరథరెడ్డి, పడాల రాములు,బండారు లాలు, సుధాకర్, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు

## పేలుళ్ల కంపెనీ మూసివేతకై త్వరలో రిలే నిరాహార దీక్షలు



సమావేశంలో మాట్లాడుతున్న కంబాల పరమేష్

**కడ్తాల్,మార్చి 06 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామ సమీపంలో ఉన్న ఎక్స్ ప్లో ప్యాబ్ మెటల్ పేలుళ్ల కంపెనీ నుంచి వచ్చే శబ్దాలవల్ల ఇండ్లు కూలిపోతున్నాయి, వృద్ధులు, చిన్నపిల్లలు అనారోగ్యం పాలవుతున్నారు. వన్యప్రాణులు చనిపోతున్నాయ. కావున ఆ బాంబుల ఫ్యాక్టరీని మూసివేయాలని గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టనందుకు కంపెనీకి వ్యతిరేకంగా త్వరలో కడ్తాల్ మండల కేంద్రంలో భారీ ఎత్తున రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు హాని కలిగించే బాంబుల ఫ్యాక్టరీ మూతపడే వరకు రిలే నిరాహార దీక్షలు ఆగవని బాంబుల ఫ్యాక్టరీ యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన రానందున రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్ల అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధమని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జోగువీరయ్య, చంద్రమౌళి, ఎంపిటిసి మార్కెట్ డైరెక్టర్ నరసింహ, రాజేందర్, హనుమాస్‌పల్లి బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు క్యాతిక మహేష్, ఎల్లగౌడ్, ఈదమయ్య, వెంకటరెడ్డి,కల్లూరి రమేష్, సర్పంచ్ యాదయ్య, ఇర్లపల్లి మహేష్, బొర్రా భాస్కర్, సురేష్, ప్రశాంత్, మంకి శ్రీకాంత్, మహేష్, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటిరీయల్ అందజేత



విద్యార్థులకు అందజేస్తున్న స్టడీ మెటిరీయల్

**మేడ్చల్, మార్చి 6. ప్రభాతవార్త ః**

విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలని గౌడవెల్లి గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ అన్నాడు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అభ్యాస స్టడీ మెటిరీయల్‌ను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి చదువుకోవాలని, చదువులో రాణించినవారికి సమాజంలో ఉన్నత స్థానం ఉంటుందని అన్నాడు. పదో తరగతిలో మంచి ఫలితాలను సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, ఉప సర్పంచ్ పెంటమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాణిక్యాల రావు , ఎస్‌ఎంసి చైర్మన్ నరేందర్ చారీ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



ఘట్‌కేసర్ అంబేద్కర్‌భవన్‌లో కంటివెలుగు శిభిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, మార్చి 6, ప్రభాతవార్త:**

అంధత్వ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 11వ వార్డుకు సంబంధించి అంబేద్కర్‌భవన్‌లో రెండోవిడత కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నేత్ర శిభిరాన్ని ఆమె సందర్శించారు. వైద్యులతో మాట్లాడి శిభిరం నిర్వహణ, సౌకర్యాలు, కళ్లజోళ్ల పంపిణీపై చర్చించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో 4 వేల మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారని 11వ వార్డులో వృద్దులు ఎక్కువగా శిభిరానికి వస్తున్నారని వారికి అవసరమైన కళ్ల జోళ్లు అందించాలని ఆమె సూచించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కంటివెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ చేపట్టారని దృష్టిలోపాలు కల్గిన వారికి కంటివెలుగుతో సమస్య తీరుతుందన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, పిహెచ్‌ఎన్ విమలరెడ్డి, అప్తమాలజిస్ట్ శిరీష, ఎఎన్‌ఎం విజయ, రాజేశ్వరీ, ఆశావర్కర్లు లక్ష్మి, మేఘమాల సిబ్బంది పాల్గొన్నారు.

## సుక్కల్ తీర్థ గ్రామంలో ఆయుష్ కార్యక్రమం

**కంగ్టి, మార్చి 6, ప్రభాతవార్త:** మండలంలోని సుక్కల్ తీర్థ్ గ్రామంలో ఆయుష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో ఆయుష్ ఆయుర్వేదిక్ వైద్యులు నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కరదీపికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఆయుర్వేదం చికిత్సలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు, గ్రామస్థులకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ప్రతి వ్యక్తి నిత్యం కాలినడక నడవాలని, వ్యాయామం చేయాలని, యోగా ఆచరించాలని సూచించారు. ఈ సందర్బంగా పలువురితో యోగాసనాలు చేయించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదేవి, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట మునిగి యువకుడి మృతి

**పాపన్నపేట, మార్చి 6, ప్రభాతవార్త:** ఏడుపాయల చెక్‌డ్యాంలో ప్రమాదావ శాస్తు నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. పోలీసులు, కుటుంబసభ్యుల కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం కొల్కుర్ గ్రామానికి చెందిన బోయిని వెంకటేశ్(26) ఆదివారం ఏడుపాయాలకు చేరుకుని వనదుర్గమ్మను దర్శించుకు ముందుకు చెక్‌డ్యాంలో స్నానం ఆచరిస్తుండగా ప్రమాదావశాస్తు నీట మునిగిపోయాడు. ఇది గమనించిన ప్రజలు వెంటనే పాపన్నపేట పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గజ ఈతగాళ్లతో వెంకటేశ్ కోసం నీటిలో వెతికినా కనిపించలేదు.అప్పటికే చీకటి పడిపోవడంతో సోమవారం ఉదయం గాలింపు చర్యలు చేపట్టగా వెంకటేశ్ మృతదేహం లభ్యమయింది. మృతుడి తండ్రి గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

**కొల్చారం, మార్చి 6 ప్రభాతవార్త:** అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం కొల్చారం మండలం రంగంపేట గ్రామ శివారులో జరిగింది. ఏఎస్‌ఐ తారాసింగ్ కథపం ప్రకారం...రంగంపేట గ్రామ శివారులోని పెద్దమ్మ గుడి వెనకాల కొత్త చెరువుకు వెళ్లే దారిలో ఒక మృతదేహం కనబడినట్లు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరకున్నామని, మృతుడు ప్రకాశం జిల్లా పొదిలి మండలం కాటువారిపాలెంకు చెందిన ఆంజనేయులుగా గుర్తించినట్లు తెలిపారు. ఇక్కడే పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎఎస్‌ఐ తారాసింగ్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నాడు.

